

భువనగిరి ఏరియా ఆస్పత్రిలోని శిశుసంరక్షణ కేంద్రంలో చికిత్స పొందుతున్న శిశువులు

# కంటికి రెప్పలా.. చంటి పిల్లల సంరక్షణ

**కార్పొరేట్‌ను తలదన్నేలా నవజాత శిశు సంరక్షణ యూనిట్**

- భువనగిరి ఏరియా ఆస్పత్రిలో సేవలు అదుర్స్
- అందుబాటులో అధునాతన పరికరాలు, యంత్రాలు
- పసిరికలు, ఫొటోథెరపీ, శ్వాస సమస్యలకు వైద్యం
- నెలకు 80మంది పసి పిల్లలకు పైగా ట్రీట్‌మెంట్
- పేదలకు రూ.లక్షల్లో తగ్గుతున్న ఆర్థిక భారం
- జిల్లాలో తగ్గిన శిశు మరణాల రేటు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : స్వరాష్ట్రంలో భువనగిరి ఏరియా ఆస్పత్రిలో వైద్య సేవలు ఎంతో మెరుగయ్యాయి. దవాఖానలో నవజాత శిశువుల కోసం రూ. 40 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గతేడాది మే 22న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దీనిని ప్రారంభించారు. అప్పటి నుంచి గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. నెలకు సుమారు 70 నుంచి 80 మందికి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు వెయ్యి మందికి పైగా చికిత్స చేశారు. పసిరికలు, ఫొటోథెరపీ, శ్వాస సమస్యలు తదితర ఇబ్బందులపై ఉచితంగా ట్రీట్‌మెంట్ చేస్తున్నారు.

### అధునాతన యంత్రాలు, పరికరాలు

నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన యంత్రాలను అందుబాటులోకి తెచ్చింది. 23 వార్మర్లు, 8 ఫొటోథెరపీ యంత్రాలు, 3 సీపాప్ మిషన్లు పని చేస్తున్నాయి. అదే విధంగా ఒక వెంటిలేటర్ కూడా అందుబాటులో ఉంది. ముగ్గురు స్పెషలిస్టు డాక్టర్లతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన నర్సులు, పీడియాట్రీషన్ల బృందం 24 గంటలూ పని చేస్తుంటారు. ఇక్కడ వైద్యంతోపాటు అన్ని రకాల పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తున్నారు. ట్రీట్‌మెంట్ ముగిశాక డిశ్చార్జి సమయంలో సరిపడా మందులు ఇచ్చి పంపిస్తున్నారు. అదేవిధంగా ఫాలోఅప్ కార్డు ఇస్తున్నారు. ప్రతి నెలా ప్రత్యేకంగా శిశు వైద్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు.

### రూ.లక్షల్లో తగ్గుతున్న ఆర్థిక భారం

సాధారణంగా అప్పుడే పుట్టిన శిశువులకు చిన్న సమస్య వచ్చినా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయడానికి సరిపడా ఎక్విప్‌మెంట్స్ ఉండవు. బయట ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్తే పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తారు. పసిపిల్లలకు ట్రీట్‌మెంట్ చేయాలంటే రోజుకు వేలల్లో ఉంటుంది. కొన్ని ఆస్పత్రుల్లో రోజుకు రూ.50 వేల దాకా తీసుకుంటున్నారు. పూర్తిగా సమస్య నయం కావాలంటే రూ.లక్షల్లో చెల్లించాల్సి వస్తుంది. దీంతో పేదలు కొన్ని సందర్భాల్లో డబ్బులు కట్టలేని పరిస్థితి. మరికొందరు ఆస్తులు అమ్ముకుని పిల్లలను బతికించుకునేవారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వమే నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడంతో పేదలపై ఆర్థిక భారం తగ్గింది. మరోవైపు సేవలు అందుబాటులోకి రావడంతో నవజాత శిశు మరణాల రేటు సైతం తగ్గుముఖం పట్టింది. కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుండడంతో పిల్లలు ఆరోగ్యంతో ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్తున్నారు.

### ఒక్క పైసా తీసుకోలేదు



నా మనువడికి పసిరికలు వస్తే నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకొచ్చాం. మూడు రోజుల నుంచి చికిత్స అందిస్తున్నారు. డాక్టర్లు దగ్గరుండి మంచిగా చూస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క పైసా కట్టలేదు. మందులు, పరీక్షలన్నింటికీ సర్కారే కడుతున్నది. మేం బయట చూపించుకుంటే లక్షలు అయ్యేవి. తెలంగాణ ప్రభుత్వం వల్లే మాకు ఉచితంగా వైద్యం అందింది.

– గాదగోని సుగుణమ్మ, కప్రాయపల్లి, ఆత్మకూరు మండలం

### ఇక్కడ మంచిగ చూస్తున్నరు



నా మనుమరాలికి డెలివరీ సమయంలోనే కాస్త ఆరోగ్యం బాలేదు. మూడు రోజుల క్రితం ఇక్కడికి తీసుకొచ్చాం. ప్రైవేట్ ఆస్పత్రి మాదిరి సేవలు అందిస్తున్నారు. డాక్టర్లు, నర్సులు చాలా మంచిగ చూసుకుంటున్నరు. ఇంత మంచిగ ఉంటదనుకోలేదు. ఇది వరకు ఏమైనా అయితే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లేది. ఇప్పుడు ఆ బాధలు తప్పాయి. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

–ఈశ్వరమ్మ, జలాల్‌పూర్, బొమ్మలరామారం మండలం

# జనం మధ్యే జగదీశ్‌రెడ్డి

**అలసట లేదు.. విరామం తెలియదు**

- ఐదు రోజులుగా సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటనలు
- పెండింగ్ పనుల్లేవు.. కొత్తవి పూర్తి చేసేందుకు తాపత్రయం
- సబ్బండ రంగాలకు సమన్యాయం జరుగాలన్న సంకల్పం
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్.. విపక్షాల్లో వణుకు

సూర్యాపేట, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో సూర్యాపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో పోల్చితే.. నేడు మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో ఏ స్థాయిలో అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా వదలకుండా, ఇవ్వని హామీలను సైతం చేస్తూ వచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డి తాజాగా నెల రోజులుగా విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల కోసం వచ్చే రెగ్యులర్ నిధులకు తోడు సూర్యాపేటలో కలెక్టరేట్, పోలీస్ భవనంతోపాటు మెడికల్ కళాశాల తదితర ప్రారంభోత్సవాలకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే రూ.143.50 కోట్లు విడుదలవడం గమనార్హం. ఇవే కాకుండా సూర్యాపేటలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా రూ.517 కోట్లకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

### కొత్త పనులు పూర్తి చేయాలన్న తపనతో..

గత తొమ్మిదేండ్లలో ఎవరూ ఊహించని విధంగా, ప్రతిపక్షాలు సైతం మెచ్చుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి నేడు సమయం తక్కువగా ఉండడం.. నిధులు అందుబాటులో ఉండడంతో ఉరుకులు, పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. ఇప్పటి వరకు తెచ్చిన నిధులు, చేసిన అభివృద్ధికి కొనసాగింపుగానే గత ఐదు రోజులుగా వందల కోట్లు వెచ్చించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. గతంలో శంకుస్థాపన చేసిన ఏ ఒక్క పని కూడా పెండింగ్ లేకపోగా నేడు శంకుస్థాపనలు చేస్తున్న పనులను కూడా పూర్తిచేయాలన్న తపనతో ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. మంత్రి పనితీరుపై జనం చర్చించుకుంటూ.. ఇలాంటి నాయకుడిని ఇప్పటి వరకు సూర్యాపేట చరిత్రలో చూడలేదని, మంత్రి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమంటున్నారు. అభివృద్ధి పనులతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో రోజు రోజుకూ జోష్ పెరుగుతుండగా, విపక్షాల వెన్నులో వణుకు వస్తుందని పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

### ఐదు రోజులుగా అలుపెరుగకుండా..

గత ఐదు రోజులుగా మంత్రి జగదీశ్‌రెడ్డి అలుపు లేకుండా పర్యటిస్తున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో అన్ని కుల, ఉద్యోగ సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేసి అన్నింటికీ స్థలాలు కేటాయించగా స్థలాల విలువతోపాటు నిర్మాణ ఖర్చులు కలుపుకుంటే దాదాపు రూ.100 కోట్లు కేటాయించినట్లే. అలాగే రూ.200 కోట్లతో ప్రభుత్వాసుపత్రి, డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, బతుకమ్మ చీరెల పంపిణీ తదితర కార్యక్రమాలతో రోజులో దాదాపు 18 గంటలు జనంలోనే ఉంటున్నారు మంత్రి జగదీశ్‌రెడ్డి.



కేసారంలో బట్రాజు సంఘం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ పాలనలో స్వర్ణయుగం

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**కేసారంలో కుల, వృత్తి సంఘాల సంక్షేమ భవనాలకు శంకుస్థాపన**

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 7 : 2014కు ముందు అచేతనంగా మారిన కుల సంఘాలు, వ్యాపార వృత్తులకు జీవం పోసింది సీఎం కేసీఆరే అని, ఆయన పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేసారం గ్రామ సమీపంలో బట్రాజు, మేదరి, రజక సంఘాల కమ్యూనిటీ హాళ్లు, మొబైల్ షాప్స్ అసోసియేషన్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అన్ని కులాలు, మతాలకు సమన్యాయం కల్పిస్తున్న సీఎం కేసీఆర్, ఆయా కుల వృత్తుల వారి ఆత్మగౌరవం పెంచేందుకు సంక్షేమ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కుల వృత్తిదారుల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అందులో భాగంగానే వృత్తిదారులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు కరువు కాటకాలు, దారిద్ర్యాలతో అలమటించిన సూర్యాపేట సీఎం కేసీఆర్ పాలనలో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించిదన్నారు. తొమ్మిదన్నర ఏండ్లలో సూర్యాపేటను వేధిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించుకున్నట్లు గుర్తుచేశారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే అది మంచి సమాజం అవుతుందని నమ్మే సీఎం కేసీఆర్ కుల వృత్తి సంఘాల సంక్షేమ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సబ్బండ వర్గాలకు రాజకీయంగా పదవులిచ్చి సముచిత గౌరవం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. అందరి బాగు కోరే సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

**దోసపహాడ్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లకు మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన**

పెన్‌పహాడ్, అక్టోబరు 7 : సమైక్య పాలనలో పేదలు కూడు, గూడు లేక అల్లాడిపోతే, స్వరాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని దోసపహాడ్, జంగంపడిగలో 100 డబుల్ బెడ్రూం ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాడు కాంగ్రెస్ హయాంలో నాగార్జునసాగర్ కాల్వపై కుంగిన దోసపహాడ్ బ్రిడ్జిని పునర్నిర్మించాలని వేడుకున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. దోసపహాడ్ ప్రజల కోరిక మేరకు మొదటిసారి తాను ఎమ్మెల్యేగా గెలువగానే ఏడేండ్ల సమస్య అయిన దోసపహాడ్ బ్రిడ్జిని ఏడు నెలల్లోనే నిర్మించి గ్రామస్తులకు అంకితం చేసినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా జై జగదీషన్న.. జై కేసీఆర్ అంటూ ఈలలు, కేరింతలతో ఆ ప్రాంగణమంతా మారుమోగింది. అభిమానులు ఉత్సాహంగా మంత్రిని తమ భుజస్కంధాలపై మోసుకుంటూ ఆయనపై పూల వర్షం కురిపించారు. దోసపహాడ్ సర్పంచ్ దొంగరి సుధాకర్, ఆయన కుమారుడు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, మాజీ సర్పంచ్‌లు, అఖిలపక్ష నాయకులు కలిసికట్టుగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు ఊరు బాగు కోసం జెండాలతో సాధించేది లేదని, అభివృద్ధి చేసే మీ లాంటి నాయకులు ఉంటే చాలని పేర్కొనడంతో తన గుండె తరుక్కుపోయిందని మంత్రి గ్రామస్తుల ముందట ఆనందభాష్పాలు రాల్చారు. పార్టీ జెండాలు పక్కన పెట్టి అభివృద్ధి ఎజెండా పాలన అందిస్తున్న గులాబీ పార్టీపై చేపడుతున్న ఆదరణ వచ్చే ఎన్నికలో చూపిస్తామని తెలుపడంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, మీసాల రమణ, ఉప సర్పంచ్ కొండేటి రాంబాబు, ఎల్లంల జగన్, విద్యాసాగర్, సద్దల యాదగిరి, కాసీం, పర్వతం నాగయ్య, కడమంచి నాగయ్య, దుర్గయ్య, మల్లయ్య, విజయ్, నాగేశ్ పాల్గొన్నారు.

### మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు..

పెన్‌పహాడ్ : 'మూడు రంగులు, కాషాయ జెండాలు వద్దు.. అభివృద్ధి చేసే గులాబీ జెండానే ముద్దు' అంటూ మండలంలోని అనాజిపురం ప్రతిపక్షాల నాయకులంతా ఏకమై విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి మద్దతుగా సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాత్రి దోసపహాడ్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల శంకుస్థాపన కోసం వెళ్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని అనాజిపురం క్రాస్ రోడ్డు నుంచి మంత్రికి మద్దతుగా రాబోయే ఎన్నికలో హ్యాట్రిక్ విజయం సాధించాలని బైక్‌ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్, బీజేపీ నాయకులు రంజాన్, వెంకన్న, పర్వతం సతీశ్, దేవయ్య, మధు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, భిక్షం, జానీతోపాటు మరో 85 మంది కార్యకర్తలకు మంత్రి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

# కాళేశ్వరం జలాలతో బంతిపూల సాగు

**మూడేండ్లుగా సాగు చేస్తున్న రైతు**

**బతుకమ్మ పండుగకు చేతికి వచ్చేలా ఏర్పాట్లు**



విరబూసిన ముద్దబంతి పూలు



అర్వపల్లి, అక్టోబర్ 7 : బతుకమ్మ పండుగకు బంతిపూలు సరికొత్త అందాలను తీసుకొస్తాయి. పండుగ నాటికి కోతకు వచ్చేలా మూడు నెలల ముందే బంతి మొక్కలను నాటు వేస్తారు. కొంతమంది రైతులు ఏటా బంతిపూల సాగుపైనే దృష్టి పెట్టి పండుగలకు విక్రయిస్తుంటారు. జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లికి చెందిన రైతు జువ్వాజి భద్రయ్య 71వ డిస్ట్రిబ్యూటరీ కింద కాళేశ్వరం జలాలతో తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో రెండెకరాలు వరి సాగు చేయగా, మిగిలిన అరెకరంలో మూడేండ్లుగా బంతి సాగు చేస్తున్నాడు. ఆంధ్రాలోని చిల్లకల్లు నుంచి ప్రతి ఏటా మొక్కకు రూ.4 చొప్పున ఖర్చు చేసి 6 వేల మొక్కలు తీసుకొస్తాడు. 60 రోజుల్లోనే రెండు కోతలు వస్తుందని తెలిపాడు. ప్రస్తుతం కిలో రూ.50 ఉండగా సీజన్‌లో 80 నుంచి 100 రూపాయల వరకు అమ్మనున్నట్లు చెప్పాడు. దీపావళి వరకు పంట కోస్తూనే ఉంటామని, ఖర్చులు పోను సుమారు రూ.40 వేలు మిగులుతాయని రైతు తెలిపాడు.

# అల్లరి

ALLARI

**టంగ్ ట్విస్టర్**



Double
bubble gum,
bubbles double.






**సీహెచ్ అఖిల్,** నల్గొండ.

**విటర్ హ్యాండ్స్**

**కథ**

## అసలైన కథ!


... మొర్రి గోపి



"**తాతయ్యా!** నేను ఓ కథ రాశాను. చదివి ఎలా ఉందో చెప్పు!" అంటూ తన రచనను హనుమంత రావు చేతికి ఇచ్చాడు రాహుల్. మనవడు రాసిన కథను చదివి, రాహుల్ వైపు ఒకసారి ప్రశ్నార్థకంగా చూశాడు హనుమంత రావు. "ఎలా ఉంది?" అని అడిగాడు రాహుల్.

"ఒరేయ్! కథలో నాయకుడు ఉండాలి కదా! నువ్వు అడ్డదారుల్లో జీవించే ప్రతి నాయకుణ్ని నాయకుడిగా చెలామణి చేశావు. చెడు పనులు చేసేవాడు ఎప్పుడూ నాయకుడు కాలేడు. కథ కూడా మంచినే ఉద్బోధించాలి. కానీ, నీ కథలో నువ్వు నాయకుడిగా అనుకున్న పాత్ర.. అంతా అడ్డదారుల్లోనే ప్రయాణించింది. నువ్వు ఈ కథ ద్వారా.. చెడు మార్గంలో ప్రయాణిస్తే ప్రయోజకులు అవుతారని పాఠకులకు చెప్పదలుచుకున్నావా?" అని అడిగాడు. "అలా అంటావేంటి తాతయ్య! ఈమధ్య నేను చూసిన సినిమాల్లో సకల వ్యసనాలు ఉన్నవాళ్లనే హీరోలుగా చూపిస్తున్నారు. అడ్డదారుల్లో అందలం ఎక్కేవారే హీరోలు. అలాంటి సినిమాలకే ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు" అంటూ వివరణ ఇచ్చాడు రాహుల్. ఆ మాటలకు ఆయన నవ్వి.. "కథా రచయితగా నువ్వు ఎప్పుడూ సమాజం మేలుకోరాలి. నువ్వు రాసే కథ ద్వారా చదివిన వారిలో మార్పు రావాలి. నలుగురికీ మేలు చేయకపోయినా ఫర్వాలేదు గానీ, అడ్డదారుల్లో వెళ్లేవారిని హీరోలుగా చిత్రీకరించి, సమాజానికి కీడు కలిగించడం మాత్రం తప్పు!" అంటూ హితవు చెప్పాడు. పదో తరగతి చదువుతున్న రాహుల్ మీద సినిమాల ప్రభావం ఎక్కువ. అందుకే అలా రాశాడు. తాతయ్య మాటలతో.. సమాజాన్ని మంచివైపు నడిపించేదే అసలైన సాహిత్యం.. అని గ్రహించాడు.

**తేడాలు కనిపెట్టండి**



**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

**పెద్దల మాట**



ఉత్తమ సాహిత్యం సమ్యక్ జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. కాలక్షేప సాహిత్యం ఆలోచనల్ని పక్కదారి పట్టిస్తుంది.

**- చాణక్యుడు**

**పూరించండి**



_up



_rab

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

**పదసృష్టి**



కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Healthy**

Ex : Heal

**తెలుసుకుందాం**

1. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు?
   - **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
2. ప్రపంచంలో లోతైన సరస్సు?
   - **లేక్ బైకాల్ (సైబీరియా)**
3. యాలకులు మొక్కలోని ఏ భాగం నుంచి వస్తాయి?
   - **ఫలం**

(upside down) జవాబు : పూరించండి : CUP, CRAB

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com